


# డాక్టర్ ఎస్.ఆర్.ఎస్.కొల్లూరి

ఎమ్.ఏ,.ఎమ్.ఏ.ఎమ్.ఏ.,పి హెచ్ .డి

తెలుగు విభాగాధిపతి

ఎస్.కె.బి.ఆర్.కళాశాల,

అమలాపురం.

చరవాణి:92472 72066

dr.srskolluri@gmail.com

# కన్యక

## శ్రీ గురజాడ అప్పారావు



# శ్రీ గురజాడ అప్పారావు - పరిచయం

గురజాడ అప్పారావు గారు (1862 సెప్టెంబర్ 21 - 1915 నవంబర్ 30) ప్రముఖ రచయిత. గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీవేత్తలలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ ఈయన చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. ఆ రోజుల్లో ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒకప్రత్యేకమైనస్థానంఉంది.ఈనాటకంలోఈయనసృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు గారు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యులు. ఈయనకు కవి శేఖర అనే బిరుదు ఉంది.

జననం : 1862 , సెప్టెంబర్ 21 విశాఖపట్నం జిల్లా, ఎలమంచిలి తాలూకా, రాయవరం

నివాసం : విశాఖపట్నం జిల్లా, ఎలమంచిలి తాలూకా రాయవరం.

ఇతర పేర్లు : జి.వి.

తల్లి : కౌసల్యమ్మ
తండ్రి : వెంకటరామదాసు

భార్య : నరసమ్మ

సంతానం: లక్ష్మీనరసమ్మ
వెంకట రామదాసు
కొండయ్యమ్మ

- ప్రవృత్తి :
  అభ్యుదయకవి
  నవలారచయిత
  సాహితీవేత్త
  సంఘసంస్కర్త
  హేతువాది
  ప్రఖ్యాతి :
  ‘కన్యాశుల్కం’, ‘దేశభక్తి ‘’దిద్దుబాటు”
  సరస్వతీ సాన్నిధ్యం :1915 ,నవంబర్ 30

# శ్రీగురజాడ గురించి మహాకవుల అభిప్రాయం

- "కన్యాశుల్కము నాటకానికి సాటి రాగల రచన భారతీయ సాహితంలో మృచ్ఛకటికం తప్ప మరోటి లేదు" - <u>శ్రీశ్రీ</u>

కవిత్రయమంటే <u>తిక్కన</u>, <u>వేమన</u>,గురజాడ"

- -శ్రీశ్రీ



- "గురజాడ 1915 లో చనిపోలేదు, అప్పుడే అతను జీవించడం ప్రారంభించాడు" - <u>*దేవులపల్లి కృష్ణశాస్త్రి*</u>



# వ్యవహారిక భాషోద్యమం- శ్రీ గురజాడ పాత్ర

- 20వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు గారు తన సహాధ్యాయి శ్రీ గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం చేశారు.వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో అలసట ఎరగకుండా తలపడ్డారు. గిడుగు వాదనాబలానికి, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగపడ్డాయి.

# కన్యాశుల్కం నాటకం

- గురజాడరచనల్లో కన్యాశుల్కం నాటకం అగ్రగణ్యమైంది.

కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ, గురజాడ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన ఉత్తమోత్తమమైన రచనలలో ఒకటి. 1892లో ప్రచురించిన మొదటి కూర్పుకు ఎన్నో మార్పులు చేసి 1909లో రెండవ కూర్పును ప్రచురించారు. వాడుక భాషలో, విజయనగర ప్రాంత యాసలో రాసిన ఈ నాటకం 100 సంవత్సరాల తరువాత కూడా ఈ నాటికీ పాఠకులను అలరిస్తూ ఉంది.

ఈనాటకం కన్నడం, ఫ్రెంచి, రష్యన్, ఇంగ్లీషు (2సార్లు), తమిళం, హిందీ(2 సార్లు) భాషల్లోకి అనువాదమైంది.



## ఇతర రచనలు :

- సారంగధర (ఇంగ్లీషు పద్య కావ్యం-ఇండియన్ లీజర్ అవర్ (విజయనగరం) లోనూ రీస్ అండ్ రయ్యత్ (బెంగాల్) పత్రిక లోనూ ప్రచురించబడింది)
- పూర్ణమ్మ
- కొండుభట్టీయం
- నీలగిరి పాటలు
- ముత్యాల సరాలు
- కన్యక
- సత్యవ్రత శతకము



- బిల్హణీయం (అసంపూర్ణం)
- సుభద్ర
- లంగరెత్తుము
- దింపులంగరు
- లవణరాజు కల
- కాసులు
- సౌదామిని (రాయాలనుకున్న నవలకు తొలిరూపం)

- కథానికలు
- మీపేరేమిటి (దేవుడు చేసిన మనుషులు సినిమా పేరు దీనినుండే గ్రహించిందే)
- దిద్దుబాటు
- మెటిల్డా
- సంస్కర్త హృదయం
- మతము విమతము
- పుష్పలవికలు

- గురజాడ అప్పారావు గారి రచన "దేశమును ప్రేమించుమన్నా"
- గురజాడ అప్పారావు గారు 1910 సంవత్సరంలో రచించిన ఈ గేయం ప్రజల్లో దేశ భక్తిని ప్రబోధించి, దేశాభివృద్ధికై ప్రజలను ఎంతగానో ఉత్తేజపరిచింది.
- దేశమును ప్రేమించుమన్నా
  మంచి యన్నది పెంచుమన్నా
  వొట్టి మాటలు కట్టిపెట్టోయ్
  గట్టి మేల్ తలపెట్టవోయ్



- శ్రీ గురజాడ దేశభక్తి సందేశం :

మాతృదేశాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి.
దేశభక్తి అంటే ప్రజాభక్తి.
కుల, మతాలకు అతీతంగా పాటి మనిషికి సహకరించాలి.
పాడి పంటల అభివృద్ధికి కృషిచేయాలి.
అసూయని వదలి ఐకమత్యగుణాన్ని అలవరుచుకోవాలి.
ప్రతి క్షణం ఉత్సాహంతో దేశ ప్రగతికి కృషిచేయాలి.
ఆడంబరమైన మాటలకు స్వస్తి పలికాలి.
ప్రజలందరికి మేలుని కలిగించే ఘనమైన పనులుచేయాలి.

# ముత్యాలసరాలు - లక్షణం

1. ఇది మాత్రాగణములతో ఏర్పడును.
2. ఇందు నాలుగు పాదాలు ఉండును.
3. 1,2,3 పాదాలలో 14 మాత్రాగణాలు ఉండును.
4. 4 వ పాదంలో 7- 14 మాత్రాగణాలు ఉండును.
5. ఇది గాన యోగ్యమైన కవితా ప్రక్రియ.

# ముత్యాలసరాల ఛందస్సు : సమన్వయం

2 1 2 2 2 1 1 1 1 1 =14
గుత్తునా ముత్యాల సరములు

2 1 1 1 2 2 1 2 1 1 =14
కూర్చుకొని తేటైన మాటల

2 1 2 1 1 2 1 1 1 1 1 =14
క్రొత్త ప్రాతల మేలు కలయిక

2 1 2 1 1 2 1 2 =12
క్రొమ్మెఱుంగులు చిమ్మగా [7-14]

# కన్యక

- కన్యక గురజాడ అప్పారావు రచించిన చిన్న పద్య కావ్యం. ఈ కథను తీసుకుని రాజు చూచిన సుందరులనెల్ల తమ కోరికకు బలియిచ్చే క్రౌర్యాన్ని, వారికి సామాన్యులకూ వుండే అంతరువును బహు చాకచక్యంగా చిత్రించారు.

తగటు బంగరు చీరెకట్టి
కురుల పువ్వుల సరుల జుట్టి
నుదుట కుంకుమ బొట్టు పెట్టి
సొంపు పెంపారన్;

తొగరు కాంతులు కనులు పరపగ
మించు తళుకులు నగలు నెరపగ
నడక లంచకు నడలు కరపగ
కన్నె పతెంచెన్
రాజవీథిని.

పట్టవలెరా దీని బలిమిని
కొట్టవలెరా మరుని రాజ్యం
కట్టవలెరా గండపెండెం రసిక
మండలిలో

నాల నడమను నట్టి వీధిని
దుష్ట మంత్రులు తాన◌ు పెండె◌ం
గట్టి కన్నెను చుట్టి నరపతి
పట్ట నుంకించెన్.

పట్టమేలే రాజ ! బలిమిని
పట్టవలెనా ? నీదు సొమ్మ
కాద కన్నియ ? నీవు కోరుట
కన్న మరి కలదా
విశ్వజాతికి వన్నె ?

యింటి దైవం వీరభద్రుడి
దేవళానికి పోయి యిప్పుడె
పళ్లెరం సాగించి వత్తును,
పైని తమ చిత్తం !

అన్నలారా తండ్రులారా
ఆలకించం డొక్క విన్నప
మాలు బిడ్డల కాసుకొనుటకు
ఆశలే దొక్క
కులము లోపల ?

కలగవా యిక్కట్లు ? మేల్కొని,
బుద్ధి బలమును బాహు బలమును
పెంచి, దైవము నందు భారం
వుంచి, రాజులలో
"రాజులై మను డయ్య !" ఇట్లని
కన్య నరపతి కప్పుడెదురై
నాలు గడుడులు నడిచి ముందుకు
పలికె నీ రీతిన్

పట్టమేలే రాజువైతే
పట్టు నన్నిపు" డనుచు
కన్యక చుట్టి
ముట్టిన మంట లోనికి మట్టి తా
జనియన్ !

పట్టమేలే రాజుపోయెను
మట్టి కలిసెను కోటపేటలు,
పదం పద్యం వట్టి నిలిచెను
కీర్తు లపకీర్తుల్

ఒక అందమైన పడుచు ప్రాయపు వైశ్య కన్యక దేవాలయానికి పూజ కోసం వెళుతుంది.

ఆ దేశపు రాజు ఆమె మీద కన్నువేశాడు. నడివీధిని దుష్టమంత్రుల సహాయంతో ఆమెను పట్టుకోదలచాడు కాని కన్యక నన్ను ముట్టుకోవద్దు, దైవకార్యం తరువాత రాచకార్యం అన్నారు కదా, నేను ఎక్కడకి దాటిపోనని పలికింది.

తరువాత వైశ్యులు రాజుతో "మీరు బలిమిని పట్టాలనుకుంటున్నారా లేకుంటే ఆమె మీది కాదా? ఇప్పుడు దేవాలయానికి వీరభద్ర పళ్ళెరం పట్టబోతున్నాం, తరువాత ధర్మసమ్మతమైతే వివాహమాడుదురు" అన్నారు.

"మేమూ దేవాలయానికొస్తాం, అక్కడ వివాహమాడతాం" అన్నాడు రాజు. అట్లే వెళ్ళారు.

వైవాహికాగ్ని యెదుట భక్తిభావభరితమైన కన్యక తమ కులము సాములకు కాసువీసముతో తృప్తిబొందక బాహుబలమును, బుద్ధిబలమును సంపాదించి మీ యాలుబిడ్డలను కాపాడుకోండని ఉపదేశించింది.

రాజును చూసి పట్టుకోవడానికి సమర్థుడవైతే పట్టుకొమ్మని ఒక్కమాటున అగ్నిగుండాన దూకింది.

# కృతజ్ఞతలు

